TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

సంపుటి: 15 సంచిక:185 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ సోమవారం 25-08-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్న ప్రచురితమవుతున్న ప్రముఖ దినపత్రిక తెలంగాణవాణి ప్రజల, పాఠకుల మన్ననలు పొందింది.

1, ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంఛార్జీలు
2, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
3, నియోజకవర్గ ఇంఛార్జీలు
4, మండల రిపోర్టర్లు

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును

సంప్రదించాల్సిన నంబర్లు
9441558369, 9182328292, 9912758107

# రంగంలోకి మహిళా కమాండో టీమ్



**సీఐఎస్ఎఫ్ చరిత్రలో మొదటి సారి..**

**రంగంలోకి మహిళా కమాండో టీమ్..**

**హైదరాబాద్, తెలంగాణవాణి**

8 వారాల పాటు వారికి ట్రైనింగ్ ఇవ్వనున్నారు. తర్వాత వారిని క్విక్ రియాక్షన్ టీమ్స్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లతో హై సెక్యూరిటీ ప్రదేశాలతో పాటు ఇతర కార్యాలయాల దగ్గర విధుల్లో పెట్టనున్నారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కీలక నిర్ణయం తీసుకుంది. చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా మహిళా కామాండోలను (%ఖీఅతీర్ ఔశీఎవఅ జశీఎఋఅఎశీ ఎఋఎ%) రంగంలోకి దించనుంది. అన్ని రకాల ట్రైనింగ్ పూర్తయిన తర్వాతే వారిని విధుల్లో ఉంచనుంది. ఎయిర్‌పోర్టులు, ఇతర సున్నిత ప్రదేశాల్లో వారిని విధుల్లో పెట్టనుంది. ప్రస్తుతం మహిళా కమాండోలకు సంబంధించి మధ్య ప్రదేశ్, బార్వాహాలోని రీజనల్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ ఇస్తున్నారు. దాదాపు 8 వారాల పాటు వారికి ట్రైనింగ్ ఇవ్వనున్నారు. తర్వాత వారిని క్విక్ రియాక్షన్ టీమ్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ (%ూఖీ%)లతో హై సెక్యూరిటీ ప్రదేశాలతో పాటు ఇతర కార్యాలయాల దగ్గర విధుల్లో పెట్టనున్నారు. మొదటి బ్యాచ్‌లో భాగంగా 30 మంది మహిళలకు ట్రైనింగ్ ఇస్తున్నారు. ఆగస్టు 11వ తేదీన ట్రైనింగ్ మొదలైంది. అక్టోబర్ 4వ తేదీ వరకు ట్రైనింగ్ కొనసాగుతుంది. రెండో బ్యాచ్ అక్టోబర్ 6వ తేదీనుంచి మొదలవుతుంది. నవంబర్ 29వ తేదీ వరకు కొనసాగుతుంది. సీఐఎస్ఎఫ్ మొత్తం 100 మంది మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి విధుల్లో ఉంచనుంది. ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా ఫిజికల్ ఫిట్‌నెస్, ఆయుధాల శిక్షణ, ఒత్తిడిలో లైవ్-ఫైర్ డ్రిల్స్, రన్నింగ్, అబ్‌స్టాకిల్ కోర్సులు, రాపెల్లింగ్, అడవుల్లో ఎలా బతకాలన్న దానిపై ట్రైనింగ్ ఉంటుంది. 48 గంటల కాన్ఫిడెన్స్ బిల్డింగ్ ఎక్సర్‌సైజ్ కూడా ఉంటుంది. నిర్ణయాలు ఎలా తీసుకుంటున్నారు. ప్రతికూల పరిస్థితిలో కూడా టీమ్‌తో కలిసి ఎలా పని చేస్తున్నారన్న దాన్ని 48 గంటల కాన్ఫిడెన్స్ బిల్డింగ్ ఎక్సర్‌సైజ్‌లో పరీక్షిస్తారు.

# చేప పిల్లల పంపిణీ



**హైదరాబాద్, తెలంగాణవాణి**

మత్స్యకారులకు ఉపాధి నిమిత్తం ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు రూ. 93.62కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26,326 నీటి వనరుల్లో 84.62 కోట్ల చేప పిల్లలు పోసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వారంలోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, అక్టోబరులోగా ఉచిత చేప పిల్లల పంపిణీ, చెరువుల్లో పోసే కార్యక్రమం చేపట్టేందుకు మత్స్య శాఖ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు టెండర్ల నోటిఫికేషన్ ఈ నెల 18నే జారీ కాగా, 20వ తేదీ ఉదయం నుంచీ టెండరు బిడ్ల స్వీకరణ ప్రారంభమైంది. సెప్టెంబరు ఒకటో తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ బిడ్లు స్వీకరిస్తారు అదేరోజు మూడున్నర గంటలకు టెండర్ బిడ్లు తెరుస్తారు. ఈ మేరకు జిల్లాల వారీగా బిడ్ డాక్యుమెంట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ టి. శ్రీనివాస్ తెలిపారు. 35-40 మిల్లీమీటర్ల సైజులో ఉండే లక్ష చేప పిల్లలకు రూ. 62,670 చొప్పున, 80-100 మిల్లీమీటరు సైజులో ఉండే లక్ష చేప పిల్లలకు రూ. 1,66,130 చొప్పున ప్రతిపాదిత వ్యయం నిర్ణయించినట్లు వెల్లడించారు.

# కాంగ్రెస్ జనహిత పాదయాత్ర



**కరీంనగర్, తెలంగాణవాణి**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఉప్పర్ మల్యాల నుంచి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ జనహిత రెండో విడత పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, హాజరయ్యారు. పాదయాత్ర లో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం ,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. జన సందోహంతో పాదయాత్ర ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

# సురవరానికి రెడ్ శాల్యూట్

**సురవరం మరణం తీరని లోటు**

**సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

**మఖ్దూం భవన్‌లో**

**కమ్యూనిస్టు నేతకు నివాళి**

**తరలివచ్చిన వివిధ పార్టీల**

**నేతలు, ప్రముఖులు**



**హైదరాబాద్, తెలంగాణవాణి**

నమ్మిన సిద్ధాంతా ల కోసం జీవితాంతం విలువలతో కూడిన రాజకీయాలతో అత్యున్నత స్థాయికి ఎదిగిన సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ప్రభుత్వం ఏదైనా మంచి కార్యక్రమం చేపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆయనను శాశ్వతంగా గుర్తుంచుకునే విధంగా మంత్రివర్గంలో చర్చించి సముచితమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం మఖ్దూం భవన్‌లో నివాళు లర్పించారు. సిఎంతో పాటు ఎంపి సిఎం చంద్రబాబునాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వామపక్ష పార్టీల నేతలు, కాంగ్రెస్ నేతలు పార్టీలకతీతకంగా ఎంఎల్‌ఎలు, ఎంపీలు, రాజకీయ ప్రముఖులు, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సురవరం సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభు త్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. సిపిఐ నేతలు డి.రాజా, కె.నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో పాటు అనేకమంది నాయకులతో సురవరం సేవలను స్మరించుకున్నారు.

# రాజీనామా చేసి గెలిచే దమ్ముందా?



**హైదరాబాద్, తెలంగాణవాణి**

పార్టీ మారిన ఎంఎల్‌ఎలు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్ తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎంఎల్‌ఎలకు ఓటమి భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కెటిఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బిఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి, తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని నిలదీశారు. అభివృద్ధి-సంక్షేమంపై బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పాలనల పోలికకెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కెటిఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బిఆర్‌ఎస్‌కు కేవలం ఇద్దరు ఎంఎల్‌ఎలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కెసిఆర్ సిఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపులలో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా అభివృద్ధి చేసి చూపించామని చెప్పారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కెసిఆర్ మార్చారని పేర్కొన్నారు. అందుకే 2023లో ఒక్క ఎంఎల్‌ఎ సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లేశారని అన్నారు. హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కెటిఆర్ ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో సిఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా..? అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చి వేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్‌ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. బిఆర్‌ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కెటిఆర్ తెలిపారు. 200 ఉన్న పెన్షన్‌ను కెసిఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేశారని ప్రశ్నించారు. ఎంఎల్‌ఎలు తమవ స్వార్థం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారుశేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎంఎల్‌ఎలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని కెటిఆర్ ఆరోపించారు.



# వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్పూర్ :మున్సిపాలిటీ ఆగస్టు 24 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

పటాన్చెరు నియోజకవర్గంలో వెనకబడిన వర్గాలకు ఆత్మ గౌరవ భవనాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు.. వడ్డెర కులస్తుల సంక్షేమానికి అండగా నిలుస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్ లో నూతనంగా నిర్మించిన వడ్డెర సంగం కమ్యూనిటీ హాల్ ను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వడ్డెరల సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వడ్డెరలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వడ్డెర సామాజిక వర్గంలోనూ ఉన్నత చదువులు చదువుతూ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, గోపాల్, ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు రుశ్వంత్ రెడ్డి, యునూస్, దాసు, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు కోమరయ్య, సంఘం ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి మారథాన్‌లో నాలుగో స్థానంలో బొడ్డుపల్లి రమేష్

డిండి:ఆగస్టు24(తెలంగాణ వాణి ప్రతినిది)

నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్. ఎం.డి. సి.) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన 21 కిలోమీటర్ల మారథాన్‌లో మన క్రీడాకారుడు అద్భుతమైన విజయం సాధించారు. మొత్తం 28,000 మంది పాల్గొన్న ఈ జాతీయ స్థాయి పోటీలో చెరుకుపల్లి గ్రామానికి చెందిన అథ్లెట్,పరుగుల వీరుడు బొడ్డుపల్లి రమేష్ నాలుగో ర్యాంకు సాధించి సత్తా చాటారు.రమేష్ సాధించిన ఈ విజయం పట్ల అతని స్వగ్రామమైన చెరుకుపల్లి ప్రజలు,మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడలో వార్డు



ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్‌ను వారు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలలో పాల్గొని మరెన్నో విజయాలు సాధించి, తన ఉద్యోగ ప్రదేశమైన మిర్యాలగూడకు,స్వస్థలమైన చెరుకుపల్లికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలి

### -బిజెపి పట్టణ అధ్యక్షుడు తుర్పాటి రాజు



హుజురాబాద్: ఆగస్ట్ 24, (తెలంగాణ వాణి)

బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో ఆదివారం స్తానిక పాత శిశు మందిర్ లో సీనియర్ నాయకుల సమావేశం నిర్వహించారు. హుజురాబాద్ శివారు గణేష్ నగర్ లో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని వెంటనే పేద ప్రజలకు మంజూరు చేయాలని బిజెపి హుజురాబాద్ పక్షాన డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అధికారుల పర్యవేక్షణలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. ప్రజాధనంతో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేడు నిరుపయోగంగా ఉండి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయకుండా ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు తప్ప పేద ప్రజలకు న్యాయం చేసింది లేదన్నారు. తక్షణమే పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు నల్ల సుమన్, సబ్బని రమేష్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, గంట సంపత్, బోరగాల సారయ్య, కోలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డికి మందకృష్ణ మాదిగ నివాళి



హైదరాబాద్:ఆగస్టు24 తెలంగాణ వాణి స్టేట్ కోఆర్డినేటర్)

కమ్యూనిస్ట్ నాయకుడు, పేద, శ్రామిక వర్గాల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నివాళులర్పించారు. మఖ్దూం భవన్‌లో సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహానికి ఆయన పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.సురవరం సుధాకర్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని మొదటి నుంచి బలపరిచారని, ఎమ్మార్పీఎస్ నిర్వహించిన అనేక కార్యక్రమాలలో పాల్గొని మద్దతు ఇచ్చారని మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విజయం సాధించిన నేపథ్యంలో, మందకృష్ణ మాదిగ సురవరం సుధాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి, ఉద్యమానికి ఆయన అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.30 ఏళ్లుగా మడమ తిప్పకుండా పోరాటం చేసి, చివరికి విజయం సాధించినందుకు సురవరం సుధాకర్ రెడ్డి అప్పట్లో మందకృష్ణ మాదిగను అభినందించారు. అంతేకాకుండా, "నువ్వు ఎంచుకున్న మార్గం, లక్ష్యాన్ని చేరుకోవడానికి అనుసరిస్తున్న విధానం సరైనది" అని ఆయన చెప్పారని మందకృష్ణ భావోద్వేగంతో తెలిపారు.

## ఆ... రైతులకు మొదటి ప్రాధాన్యతలో

# యూరియా బస్తాలు

హుజురాబాద్: ఆగస్ట్ 24, (తెలంగాణ వాణి)



ఇప్పటి వరకు కొనుగోలు చేయని రైతులకు మొదటి ప్రాధాన్యతలో యూరియా బస్తాలను ఇవ్వడం జరుగుతుందని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు జీ.సునీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిరంతర సంప్రదింపులు జరుగుతున్నందున హుజురాబాద్ డివిజన్ లోని అన్ని మండలాలకు త్వరలోనే తగినంత యూరియా ను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అందించడం జరుగుతుందని, ఇప్పటికే యూరియా బస్తాలను కొనుగోలు చేసిన రైతులు దయచేసి మళ్ళీ కొనుగోలు చేయడానికి రావద్దని కోరారు. ఇప్పటివరకు తీసుకోని రైతులకు మాత్రమే తదుపరి వచ్చు యూరియా బస్తాలను ఇవ్వడం జరుగుతుందని, ఇందుకొరకు ఇప్పటి వరకు ఏ రైతులు యూరియా బస్తాలను కొనుగోలు చేశారు, ఎక్కడ కొనుగోలు చేశారు, ఎన్ని బస్తాలను కొనుగోలు చేశారు అన్న పూర్తి వివరాలను తయారు చేసుకోవడం జరిగిందని వెల్లడించారు. రైతు సోదరులు ఈ విషయాన్ని గమనించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారికి వ్యవసాయ శాఖ వారికి సహకరించాలని కోరారు.

## అరెస్ట్ చేసిన ప్రజాసంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి

### -పి.వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్-

హైదరాబాద్:ఆగస్టు24
(తెలంగాణ వాణి స్టేట్ కోఆర్డినేటర్)



ప్రజల ద్వారా ఎన్నికై, ప్రజాస్వామ్యబద్ధంగా పాలన అందిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గిరిజనులపై జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా నిర్వహించ తలపెట్టిన సభకు అనుమతి నిరాకరించడం దారుణమని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై ఎల్) రాష్ట్ర కార్యదర్శి సంతోష్ తీవ్రంగా ఖండించారు. ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఆధ్వర్యంలో వరంగల్‌లో ఆగస్టు 24న జరగాల్సిన సభకు అనుమతి ఇవ్వకపోవడం, అంతేకాకుండా ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు.ఈ సభకు స్వయంగా కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ప్రకటించినప్పటికీ, ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని సంతోష్ ఆరోపించారు. సభను రద్దు చేసుకున్నట్లు రాత్రి ప్రకటించినప్పటికీ, రాత్రికి రాత్రే ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజాస్వామ్య హక్కులను కాపాడతామని హామీ ఇచ్చి, ఇప్పుడు వాటిని తుంగలో తొక్కిందని ఆయన గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ కూడా చేస్తుందని విమర్శించారు. ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక సభకు బీజేపీ మినహా అన్ని పార్టీలు హాజరవుతున్నా, అనుమతి నిరాకరించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ లోపాయికారీ ఒప్పందాలు మరోసారి బయటపడ్డాయని పేర్కొన్నారు .ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తున్న ఈ సభకు అనుమతి నిరాకరించడం దుర్మార్గమని, ఇలాంటి చర్యలను విద్యార్థులు, యువజనులు, మేధావులు, ప్రజలు, బుద్ధిజీవులు తీవ్రంగా ఖండించాలని పి.వై.ఎల్. పిలుపునిచ్చింది.

## ఆపదలో అండగా నిలిచిన త్రిషమ్మ..



మెదక్ / టేక్మాల్ / ఆగస్టు 24 ( తెలంగాణ వాణి ప్రతినిధి )

టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన కంకర (సింగూరి) బీరప్ప భార్య విట్టమ్మ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకారం అని యువ నాయకురాలు త్రిష రాజనరసింహ అన్నారు.విట్టమ్మ మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకులు యువ నాయకురాలు, రాజనరసింహ ఫౌండేషన్ ఛైర్మెన్.తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. కుమార్తె త్రిషమ్మ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన త్రిషమ్మ తక్షణ సహాయంగా రూ.15000 రూపాయలు అంత్యక్రియలకి అందజేశారు.కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని సూచించారు. సహాయం అందించిన త్రిషమ్మ కు కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భరత్ భూషణ్,చీలపల్లి రవి శంకర్, భవాని అంజయ్య,శంకర్,రమేష్,చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

## కమ్యూనిస్టు పార్టీకి మార్గదర్శకులు, సురవరం

## సీపీఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్

అక్కనపేట:ఆగస్టు24 (తెలంగాణ వాణి విలేకరి)



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శ్రేణులకు మార్గదర్శకులు, దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తి సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ అక్కనపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ కొనియాడారు. అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించిన సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి శనివారం అక్కనపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొమ్ముల భాస్కర్ మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నడిచి, విలువలతో కూడిన రాజకీయాలు చేశారని తెలిపారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర,జాతీయ అధ్యక్షుడిగా ప్రధాన కార్యదర్శిగా ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా పనిచేసి ఎన్నో విద్యార్థి, యువజన పోరాటాలను నిర్వహించారని గుర్తు చేశారు. సీపీఐ ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు.రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంటు సభ్యుడిగా గెలిచి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. జాతీయ స్థాయిలో అనేక చట్టాలు, సంస్కరణలు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు.జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, సామాజిక ఆర్థిక అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగిన గొప్ప మేధావి అని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సురవరం మరణం యావత్ భారత ప్రజానీకానికి కార్మిక వర్గానికి కమ్యూనిస్టులకు తీరని లోటని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొజ్జపురి రాజు నాయకులు మాచర్ల శ్రీనివాస్ బండి శ్రీనివాస్ పోచయ్య ఎల్లయ్య రాములు కనకయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ధర్మారానికి పథకాల పంట

### క్రీడల్లో సత్తా చాటుతున్న అన్నా చెల్లెలు

ధర్మారం :ఆగస్ట్ 24 (తెలంగాణ వాణి విలేకరి)

మండల కేంద్రానికి చెందిన రేవంతన్న అభిమాని ఓరెం చిరంజీవి కుమారుడు అభినయ్, కూతురు సౌజ్ఞ శ్రీ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతూ అథ్లెటిక్స్ లో సత్తా చాటి ఎక్కడ పోటీలు నిర్వహించినా పథకాలను కైవసం చేసుకుంటు అందరి మన్ననలు పొందుతున్నారు.ఆదివారం గోదావరిఖని లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో బాలుర 600 మీటర్స్ రన్నింగ్ లో మొదటి స్థానం దక్కించుకున్న అభినయ్, బాలికల 600 మీటర్స్ రన్నింగ్ లో మొదటి స్థానం దక్కించుకున్న సౌజ్ఞ శ్రీ, 60 మీటర్స్ స్ప్రింట్ తృతీయ స్థానం లో సౌమ్య శ్రీ మన జిల్లా తరపున రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యింది. అనేకసార్లు జిల్లా స్థాయి క్రీడలలో మంచి ప్రతిభా కనబరుస్తూ మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి తండ్రి కన్న కలలను సాకారం చేస్తూ. పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు చేస్తున్న ఈ అన్నా చెల్లెలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉచిత వైద్య శిబిరం



లక్షెట్టిపేట, ఆగస్టు 24 (తెలంగాణ వాణి) పట్టణంలోని ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్ లో కరీంనగర్ ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ బండారి రాజ్ కుమార్ మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువమంది పేద ప్రజలు చికిత్స పొందలన్నారు. వైద్య శిబిరంలో ఆధునిక పరికారాలతో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో 100 మందికి పరీక్షల నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్షలు, ఈసీజీ చేసినట్లు తెలిపారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ నాయకులు షేక్ చాంద్, మాజీ కోఆప్షన్ సభ్యులు నూనె ప్రవీణ్, బిళ్ళ మారుతి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 25 నుండి తెలంగాణ విద్యార్థి పోరు యాత్ర

### రాజకీయ మైలేజ్ కోసమే విద్యారంగంలో రేవంత్ రెడ్డి కొత్త హామీలు.

### జి సురేష్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు

ఎల్లారెడ్డి ఆగస్టు 24 తెలంగాణ వాణి ప్రతినిధి

రాజకీయ మైలేజ్ కోసమే విద్యారంగంలో రేవంత్ రెడ్డి కొత్త హామీలు ఇస్తున్నారని పి డి యస్ యూ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు , జి సురేష్ విమర్శించారు. ఆదివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కామారెడ్డి కమిటీ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు జి సురేష్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్ మిథున్ నరేష్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పై గుంతల పూడ్చివేత



మందమర్రి టౌన్ ఆగస్టు 24 (తెలంగాణ వాణి విలేకరి)

మందమర్రి పట్టణంలోని పాల చెట్టు రోడ్డు పైన కొద్ది కాలంగా వరుసగా వర్షాలు పడుతున్న కారణంగా ఏర్పడిన గుంతలను ఆదివారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు రోడ్డుపై గుంతలను పూడ్చి వేశారు.అనంతరం సంస్థ వ్యవస్థా పక అధ్యక్షులు షేక్ అజీ మొద్దీన్ జిల్లా అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్ మాట్లాడుతూ. ప్రమాదక రంగా మారిన గుంతలను ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులందరము కలిసి ఈరోజు తాత్కాలికంగా పూడ్చివేయడం జరిగిందని దగ్గర్లో ఉన్న కస్తూరిబా స్కూల్,మోడల్ స్కూల్ ఉండడం వలన పిల్లలు అదే మార్గంలో వెళ్లడం జరుగుతుందని ఒక్కొక్క సమయంలో ఆ గుంతలు కనపడక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నా యని అన్నారు.దీనిపై ఉన్నత అధికారులు వెంటనే చొరవ తీసుకొని మరమ్మత్తులు జరిపిం చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవి రాజ్,ఎండి జావిద్ పాషా, సుందర్ , చందు, దిలీప్, సంజయ్, సాయి తేజ చిలుముల రాజు,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం

## EDITORIAL

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బింది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్‌ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన

కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్‌ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్‌ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం



## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



బేలా, ఆగస్టు : 24 ( తెలంగాణ వాణి )

ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాన్ని ప్రభుత్వం సాధ్యమైనంత వరకు భరించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఇందులో భాగంగానే బేలా లోని పెన్ గంగా నది పరివాహక గ్రామలైన సాంగిడి, భేదోడా, మనియర్ పూర్ తదితర గ్రామాల్లో పర్యటించి నీట మునిగిన పంటపొలాలను పరిశీలించి, పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర మాట్లాడుతూ వరదల వల్ల పంట నష్టపోయిన రైతులు అధైర్య పడకుండా ప్రైవేట్ అప్పులు, బ్యాంకు అప్పులు ఏమున్నా నేరుగా తనను కలిసి తమ సమస్యలను చెప్పుకోవచ్చు అన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి ని కలిసి జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలను స్వయంగా తెలియజేసి, రైతులను ఆదుకునే తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఇటీవల మంత్రి జిల్లాలో పర్యటించి, పదివేల ఆర్థిక సాయం చేస్తామని చెప్పిన దానిమీద సైతం క్లారిటీ లేదని పేర్కొన్నారు. రైతులతో పాటు కౌలు రైతుల సైతం పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని ఈ నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు. మండల నాయకులు ఇంద్రజిత్ మురళీధర్ ప్రవీణ్. దత్త నిక్కము సందీప్.నవీన్. రాము రాకేష్. సూర్య . తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యపై తక్షణమే స్పందించడం పట్ల హర్షం



మందమర్రి టౌన్ ఆగస్టు 24 (తెలంగాణ వాణి విలేకరి)

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో ఆదివారం టాటా ఎస్ ట్రాలీ డ్రైవర్ అజాగ్రత్తగా డ్రైవింగ్ చేసి విద్యుత్ ఫోల్ ను డీకొట్టడంతో విద్యుత్ ఫోల్ విరిగిపోయి బస్తీలో విధ్యుత్ సరఫరా నిలిచిపోయింది.దీనితో విద్యుత్ స్తంభం విరిగి విద్యుత్ నిలిచిపోగా సమ స్యపై బస్తి ప్రజలు కాంగ్రెస్ వార్డు ఇంచార్జి జావిద్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో దీని పై వెంటనే స్పందించి మందమర్రి విద్యుత్ ఏ ఇ, శ్రీనివాస్, ఎస్సై రాజశేఖర్ కు సమాచారం అందిం చారు. విద్యుత్ సమస్యపై వెంటనే స్పందించి విద్యుత్ పునరుద్ధరణ కృషి చేసిన ఏ ఇ శ్రీనివాస్, ఎస్సై రాజ శేఖర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు జావిధ్ ఖాన్ కు వార్డు ప్రజలు కృతజ్ఞ తలు తెలిపారు.

## ఘనంగా తీజ్ పండగ ఉత్సవాలు



ఎల్లారెడ్డి ఆగస్టు 24 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో సోమర్యాగడ్ తండాలో తీజ్ పండుగ ఉత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ యొక్క తీజ్ పండుగకు ఎల్లారెడ్డి చుట్టూ పక్కన సేవాగడ్ వద్ద యొక్క తీజ్ పండుగకు వివిధ ప్రాంతాల నుంచి బంజారా సోదరులు సోదరీమణులు అందరు కూడా ఈ యొక్క బంజారా ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత అయినటువంటి ఈ యొక్క ఉత్సవానికి ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా హాజరు కావడం జరిగింది ముఖ్యఅతిథిగా అలాగే అందరు కూడా ఈ యొక్క పండుగ సందర్భంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ తరపున వారందరూ కూడా తీజ్ పండుగ యొక్క శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో బంజారా తాండ బంజారా సోదరులు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో బంజారా సోదరరులు నాయకులు పాల్గొనడం జరిగింది.

## జిన్నారం మండలంలో నూతన కోర్టు ప్రారంభం





జిన్నారం:ఆగస్టు24(తెలంగాణ వాణి ప్రతినిది)

జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన కోర్టును ఈ రోజు ఘనంగా ప్రారంభించారు.ఈ కోర్టు ప్రారంభోత్సవానికి మండలంలోని ప్రజలంతా పెద్ద సంఖ్యలో హాజరై తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా, జిన్నారం బీఆర్‌ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను (పీపీలను) సన్మానించారు. అలాగే, ఈ కోర్టు ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పీపీలు ప్రతాప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాలకిషన్లకు ఘన సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, ఎర్రుల లింగం, మల్లేష్, నిఖిల్ గౌడ్, యాదయ్య, బాల్ రాజు, డప్పు నానిలతో పాటు జిన్నారం నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిగ్ బజార్ ప్రారంభోత్సవంలో కురుమ సాయిబాబా



ఎల్లారెడ్డి ఆగస్టు 24 తెలంగాణ వాణి ప్రతినిధి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బిగ్ బజార్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా మరియు ఎల్లారెడ్డి మండల పి ఏ సి ఎస్ డైరెక్టర్ గోపికృష్ణ లు పాల్గొన్నారు. అలాగే నాలుగో వార్డ్ అధ్యక్షుడు శంకరయ్య అలాగే పప్పు వెంకన్న మాజీ ఉపసర్పంచ్ ఎల్లారెడ్డి మరియు భాస్కర్ రెడ్డి, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నాగరాజన్నకు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ తరుపున కూడా శుభాకాంక్షలు చెప్పడం జరిగింది.

## ఐదు నెలలుగా కమిషన్ పెండింగ్: రేషన్ డీలర్ల అవస్థలు




ఆదిలాబాద్:ఆగస్టు24 (తెలంగాణ వాణి ప్రతినిది)

గత ఐదు నెలలుగా కమిషన్ విడుదల కాకపోవడంతో రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపు అద్దె,షాపులో పనిచేసేవారి జీతాలు హమాలీ అన్‌లోడింగ్ ఛార్జీలు కరెంట్ బిల్లు వంటి ఖర్చులన్నీ భరించిన తర్వాత తమ కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిందని రేషన్ డీలర్ల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది.పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా కుటుంబాలను పోషించుకోలేక తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నామని డీలర్లు తెలిపారు.ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.?"వారం రోజుల్లోగా మా ప్రధాన డిమాండ్ అయిన ఐదు నెలల పెండింగ్ కమిషన్‌ను విడుదల చేయకపోతే, ప్రజా పంపిణీ వ్యవస్థను స్తంభింపజేస్తామని"జిల్లా రేషన్ డీలర్ల తరఫున ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రెచ్చగొట్టేలా సోషల్ మీడియా పోస్టులు పెట్టితే చర్యలు

ఆదిలాబాద్, ఆగస్టు : 24

( తెలంగాణ వాణి ప్రతినిధి )



ఆదిలాబాద్ గ్రామీణ మండలం అంకోలి గ్రామం నందు ఇరు వర్గాల వారికి ఎలాంటి సమస్యలున్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వాట్సప్ గ్రూపుల నందు గొడవలకు దారి తీసేలా అందరూ జమ కావాలని పోస్టులు పెట్టడం, ఒక ప్రదేశం నందు గుమ్మి గుడడం, గ్రూపులు కట్టడం ఇలాంటి పోస్టులు వాట్సాప్ నందు స్టేటస్లుగా పెట్టుకోవడం చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వాట్సాప్ స్టేటస్ లుగా పోస్టులు పెడుతూ వర్గాల మధ్య రెచ్చగొట్టే వాతావరణాన్ని సృష్టించిన వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా ఏర్పాటు చేసిందని, గొడవలకు దారి తీసేలా ఉన్న పోస్టులను ప్రోత్సహించే వాట్సప్ గ్రూపు అడ్మిన్ లపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించాలని ఎలాంటి విద్వేషాలను రెచ్చగొట్టే వదంతులను నమ్మవద్దని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని డయల్ - 100 ద్వారా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

## బిల్వార్చనతో మారుమోగిన వీరభద్రుని ఆలయం



బొంతపల్లిలో వైభవంగా లక్ష బిల్వార్చన మహోత్సవం

గుమ్మడిదల:ఆగస్టు24 (తెలంగాణ వాణి ప్రతినిది) సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది.ఆలయ కార్యనిర్వహణాధికారి శశిధర్ గుప్తా ఆలయ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన నిమజ్జన పూజా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేద మంత్రాలు,వాయిద్యాలతో ప్రారంభమైన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరభద్రుని ఆలయం నుంచి పురోహితుల మంత్రోచ్ఛరణలు, డప్పు వాయిద్యాల మధ్య లక్ష బిల్వార్చన కలశాన్ని ఊరేగింపుగా వీరన్న చెరువు వద్దకు తీసుకువెళ్లారు. అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించి, బిల్వార్చన నిమజ్జనం చేశారు.ఈ పూజా కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు సురభి నాగేందర్ గౌడ్,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందడం లేదు

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



జూలూరుపాడు: ఆగస్ట్ 24 :

రైతులకు సరిపడా యూరియా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం అని, మార్పు అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో దొంగ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో సరిపడా యూరియా ఎరువులు దొరకక రైతుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ పాలనలో రైతు రాజు పేరుగాంచిన తెలంగాణాలో కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం రోడ్ల మీదకు వచ్చి చెప్పులు లైన్లో పెట్టి అవస్థలు పడుతున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇద్దరు కలిసి తెలంగాణ రైతులను నట్టేట ముంచుతున్నారని, రాష్ట్రంలో ఒక పక్క యూరియా కోసం రైతులు, మరోపక్క ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ కోసం విద్యార్థులు, వేతనాల కోసం ఔట్ సోర్సింగ్ కార్మికులు, రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం బీహార్ ఎన్నికలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రజా సమస్యల పైన దృష్టి పెట్

## "కమ్మలు అంటే, బ్రహ్మ స్వరూపులు కాదు"!

### "కమ్మల బిడ్డ ఎన్టీఆర్ యాదవుల బిడ్డ కాదు!"

### "కమ్మ బిడ్డలు కృష్ణుని వారసులెట్లయితరు? "



జనగామ:ఆగస్టు24(తెలంగాణ వాణి ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ లోని గుంటూరు జిల్లా తక్కెళ్ళపాడు గ్రామంలో,సినీ నటుడు ఎన్ టీ ఆర్ విగ్రహానికి శ్రీకృష్ణుని రూపం తగిలించి,కమ్మలు చారిత్రక అజ్ఞానులుగా మిగిలిపోవద్దని, విగ్రహ ప్రతిష్టాపనను మానుకోవాలని, అఖిల భారత యాదవ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు బనుక సిద్ధిరాజు యాదవ్,జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ సాధం రాజన్నలు ఒక సంయుక్త ప్రకటనలో కమ్మ సమాజానికి విజ్ఞప్తి చేశారు.మీ సామాజిక వర్గంలో పుట్టిన మహానటుడు ఎన్టిఆర్ ను మా సామాజిక వర్గంలో పుట్టినట్లు తప్పుడు చరిత్రను సృష్టించవద్దని వారు ఆ ప్రకటనలో కమ్మ సమాజాన్ని కోరారు.జ్ఞానవంతులైన వారు కోకొల్లలుగా ఉన్న మీ సామాజిక వర్గంలో ఉన్న జ్ఞానవంతుల మాటను ఎవరైనా లెక్కచేయకుండా పురాణ ఇతిహాసాల్లోని అవతార పురుషుడిగా ఆయన విగ్రహాన్ని పెట్టుకోదలిస్తే, అత్యంత పరాక్రమశాలులైన,అర్జునుడు, రాముడు,దుర్యోదనుడు,కర్ణుడి లాంటి పౌరానిక పాత్రలను రక్తి గట్టించిన ఆయన రూపాలను కూడా పెట్టుకోవచ్చు. అది కాదని ఎవరేం చేస్తరో? చూస్తమని మొండిగా యాదవులతో పెట్టుకోవాలని అహంకారపూరి తంగా ఎవరైనా, ప్రవర్తించడం తగదని,బాధ్యత గల కమ్మ సామాజిక వర్గ పెద్దలు,ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు ఈ విషయంలో విజ్ఞత ప్రదర్శించాలని, ఉద్రిక్తలకు తావునివ్వవద్దని అది సమాజానికి మంచిది కాదని కమ్మ సమాజానికి వారు హితవు పలికారు.చారిత్రకంగా ప్రఖ్యాతి గాంచిన రెండు సామాజిక వర్గాలు,చిన్న చిన్న విషయాలల్లో స్పర్థలను పెంచుకుని ఒక సామాజిక వర్గం మనోభావాలను, మరొక సామాజిక వర్గం కించపరిచి, విద్వేషాలను పెంచి పెద్ద చేయడం అవాంచనీయమైనదిగా బావించాలని వారు అన్నారు. ఎన్టిఆర్ కుటుంబ సభ్యులు,ఆయన అల్లుడైన ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవసరం లేని ఘర్షణను నివారించడానికి అనువుగా పునరాలోచన చేయాలని వారు కోరారు.మహానుభావుడు శ్రీ కృష్ణుడు,మా మూల పురుషుడు!,మా పితామహుడు!, ఒక్క మాటలో సామాన్యుల పరి భాషలో చెప్పాలంటే,ఆయన మా తాత!,మా తాతకు మేమే వారసులం తప్ప,కమ్మలు కాదు!,అని,కమ్మల్లోని విజ్ఞత కలిగిన పెద్దలందరికీ తెలుసు.కాబట్టి మా మనోభావాలను, రెచ్చగొట్టకుండా, మా ఆత్మగౌరవాన్ని కించపరచకుండా సంయవనం పాటించి ఘర్షణను నివారిస్తారని ఆశిస్తున్నం.ఘర్షణను నివారించ దలచిన కమ్మల్లోని బుద్ధిజీవుల సలహాలు, సూచనలను కాదు కూడదు ఏం చేస్తరో చూసు కుంటం అని మొండి తనానికి పాల్పడక పోవడం ఇరువర్గాలకు క్షేమధాయకమైనది.దేశంలో మీరు విస్తరించి ఉన్నంత విశాల ప్రాంతాలను మేమూ పాదుకుని ఉన్నం.ఘర్షణ పెంచడమా!,ముగించడమా?అనే విషయం ఎన్ టీ ఆర్ బంధు,మిత్రుల చేతుల్లో ఉంది.ఘర్షణను నివారిస్తరని ఆశిస్తున్నం.సామరస్యాన్ని దిక్కరించి మొండి తనంతో ఎన్టీఆర్ శ్రీ కృష్ణుని విగ్రహాన్ని ఆవిష్కరణ చేస్తే, తెలుగు రాష్ట్రాల యాదవులు అడ్డుకొని తీరుతారని,జరిగే పరిణామాలకు ఆవిష్కర్తలే, బాధ్యతవహించవలసి ఉంటుందని వారు పేర్కొన్నారు.

## ఆదుకున్న ఆర్.ఎం.పి వైద్యులు కొలిశెట్టి నరేష్

ఏన్కూర్: ఆగస్ట్ 24 ( తెలంగాణ వాణి ప్రతినిధి):

గోడ కూలి గాయపడి గత ఐదు సంవత్సరాల నుంచి మంచానికే పరిమితమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం బర్మా క్యాంపు చెందిన గుబ్బల సతీష్ కు నడుము పై భాగం దెబ్బతిని అనారోగ్యంతో కాలం వెళ్లదీస్తున్నాడు. నేనున్నానని అభయమిస్తూ మానవత్వం చాటిన ఏన్కూర్‌కు చెందిన ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ కొలిశెట్టి నరేష్ కుటుంబ ఖర్చుల నిమిత్తం సతీష్ కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు.సమాజంలో ప్రతి ఒక్కరు సంపాదనే ధ్యేయంగా పని చేయకుండా తోటి వారు ఆపదలో ఉంటే ఎంతో కొంత సహాయం చేసి మానవత్వం చాటు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందులో ముందు వరుసలో ఉన్నాడు ఆర్ఎంపీ వైద్యులు కోలిశెట్టి నరేష్. ఏన్కూర్ లో వైద్య వృత్తిలో స్థిరపడి అనారోగ్యంతో బాధపడే చాలామందికి తనకు తోచినంత సహాయం చేసి మానవత్వం చాటుకుంటున్నాడు. సతీష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు నరేష్, రాజేశ్వరి, దంపతులు సతీష్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆర్థిక సాయం అందజేయడంతో పలువురు అభినందించారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం.

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.



హనుమకొండ ఆగస్టు 24 (తెలంగాణ వాణి టౌన్)

విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. త్వరలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోవుతున్న తరుణంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్ నియంత్రణపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన చేస్తూ విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది తీవ్రమైన నేరమంగా పరిగణించబడుతుందని. ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని. ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని. దీనితో ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కొసం ప్రత్యేక పరివేక్షణ వుండాలని. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24గంటల హైల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని. ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని. ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచిస్తూ. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని. కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

## రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను, అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం.

### సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)

### రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న.



హనుమకొండ ఆగస్ట్ 24 (తెలంగాణ వాణి టౌన్)

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను హత్య చేస్తూ, ఆదివాసీల హక్కులను కాలరాస్తూ, అడవి సంపదను కార్పొరేట్ పెట్టుబడి దారి వర్గాలకు కట్టబెడుతున్న చర్యలను నిరసిస్తూ నేడు వరంగల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో రాష్ట్రం లోని వివిధ ఆదివాసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడమే కాకుండా, నిన్న రాత్రి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాల నాయకులను ప్రజాస్వామికంగా అక్రమ అరెస్టులకు పాల్పడటాన్ని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన ప్రజాసంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ప్రాగ్భలాలు పలికి, నేడు పౌరుల ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛను హరిచివేయడమే కాకుండా అక్రమ నిర్బంధాలకు, అరెస్టులకు పాల్పడటం చాలా దుర్మార్గపూరితమైన చర్యలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామిక చర్యలపై ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## పోలీసులను పెట్టి యూరియా అమ్మకాలు జరపడం సిగ్గుచేటు

### సిపిఎం పార్టీమండల కార్యదర్శి తాడూరి రవీందర్



కొమురవెల్లి. (తెలంగాణ వాణి ప్రతినిధి)ఆగస్టు.24

పోలీసులను పెట్టి రాష్ట్ర ప్రభుత్వం యూరియా అమ్మకాలు జరపడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ విమర్శించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా తాడూరి రవీందర్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ పహారాల నడుమ యూరియా అమ్మకాలు జరపడం రైతులను అగౌరవపరిచినట్లే నని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో యూరియా ను ఇద్దరు ఎస్ఐ లు 20 మంది కానిస్టేబుళ్ల బందోబస్తు నడుమ అమ్మకాలు జరపడం బాధాకరం అన్నారు. రైతులు యూరియా బస్తాల కొరకు రైతు వేదిక దగ్గర చిట్టి రాసిస్తేనే దుకాణంలో బస్తాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. ఇందుకేనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు హరిగోస పడుతున్నారని, రైతు కష్టాలను పట్టించుకునే నాధుడే లేడన్నారు. రైతాంగానికి సరిపడా యూరియా ఇవ్వడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, వచ్చే ఎన్నిక ల్లో రైతులే ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారన్నారు. తక్షణమే మండలంలో యూరియా కొరతను అరికట్టి ,రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తేలు ఇస్తారి ,కర్రోల ఎల్లయ్య, తాడూరి భరత్ కుమార్, సున్నం యాదగిరి , శ్రావణ చారి , నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఐయుఏంఎల్

## జాతీయ అధ్యక్షుడిని కలిసిన షేక్ బాజీ బాబా



ఖమ్మం బ్యూరో,ఆగస్టు-24(తెలాంగాణ వాణి)

ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖాదర్ మోహిద్దీన్ ను ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఢిల్లీలో కలిశారు. ఐయుఏంఎల్ జాతీయ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం మరియు ఆ పార్టీ జాతీయ సదస్సుకు అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు ఢిల్లీ వచ్చారు.ఈ సందర్భంగా అక్కడ జాతీయ అధ్యక్షుడు ఖాదర్ మొహిద్దిన్ ను రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకీల్ తో కలిసి పార్టీ అభివృద్ధి మరియు తదితర విషయాల గురించి చర్చించారు.



## చిన్నారిని ఆశీర్వదించి ప్రభాకర్ రెడ్డి

వికారాబాద్/పరిగి:ఆగస్టు24 (తెలంగాణ వాణి ప్రతినిది)

తిమ్మాయిపల్లిలో జరిగిన ఒక చిన్నారి ఫంక్షన్‌లో దోమ మాజీ పీఏసీఎస్ చైర్మన్ దాతన్నగారి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. కుర్వ లక్ష్మణ్ మేనకోడలి ఫంక్షన్‌కు హాజరైన ప్రభాకర్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.?ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కోళ్ల వెంకటయ్య, బోయిన్ వెంకటయ్య మరియు ఇతర నాయకులు కూడా పాల్గొన్నారు.

## కార్మిక సంఘ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి:యల్క సోమయ్య గౌడ్



హుజూర్ నగర్ ఆగస్టు 24 తెలంగాణ వాణి

పాలకీడు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3 వ మహాసభకు ముఖ్య అతిథిగా సి ఐ టి యు అనుబంద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు కార్మికులతో అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఉపసంహరించు కోవాలని,పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేసి కార్మికులకు నష్టం కలిగించే బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని, సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని,సెప్టెంబరు 1 న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రద చేయాలని కార్మికులను కోరారు.సమావేశ అనంతరం సి ఐ టి యులో 50 మంది కార్మికులు సంఘంలో చేరారని వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ పాలకీడు మండలంలో 22 గ్రామ పంచాయతీలలో మన సంఘం విస్తరించి తొమ్మిదిరంగాల కార్మికులందరినీ వెల్ఫేర్ బోర్డులో చేర్పించాలని బోర్డు ద్వారా పథకాలను కార్మికులకు అందే విధంగా చూడాలని అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా దానవత్ నెహ్రూ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రూపవత్ ఏడుకొండలు హజిమ్ మౌలాలి తురక వెంకన్న స్వామి రవీందర్ రూతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లకావత బాలాజీ నాయక్ వేముల రామయ్య వెంకటేశ్వర్లు సైదులు సీత తదితరులు పాల్గొన్నారు.

## బాయర్ కంపెనీ నూతన ఉత్పాదన బికోటా ఆవిష్కరణ




తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( ఆగస్టు 24) :

నర్సంపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్ ఆవరణలో బాయర్ కంపెనీ ఆధ్వర్యంలో నూతన ఉత్పాదన బికోటాను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మరియు బాయర్ కంపెనీ ప్రతినిధులు హితేష్ శర్మ, శ్రవణ్ కుమార్, అశోక్ రెడ్డి, విక్రమ్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మరియు కంపెనీ ప్రతినిధులు బాయర్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బికోటా గుళికల మందును వరి పొలంలో నాటు వేసిన 15 నుండి 25 రోజుల మధ్యలో వాడుకోవాలని, దీని వాడకంతో వరి పంటను మోగి పురుగు మరియు ఉల్లికోడు (రాగి గొట్టం) నుండి సమర్థవంతంగా రక్షించుకోవచ్చని తెలిపారు.ఫలితంగా పంటలో అధిక పిలకలు పెరిగి, పచ్చగా వృద్ధి చెంది, రైతులకు ఎక్కువ దిగుబడి అందిస్తుందని వివరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుమారు 30 గ్రామాల నుండి 800 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్, డిస్ట్రిబ్యూటర్ నరేంద్ర కుమార్ మరియు నర్సంపేట డీలర్లు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపల్లె,సిరిసిల్ల గ్రామాల్లో ఘనంగా పోచమ్మ బోనాల వేడుక



మొగుళ్ళపల్లి:ఆగస్టు24 (తెలంగాణ వాణి ప్రతినిది)

మొగుళ్ళపల్లి మండలంలోని ఎల్లారెడ్డిపల్లె, సిరిసిల్ల గ్రామాల్లో పోచమ్మ బోనాల పండుగను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు గ్రామాల్లో నూతనంగా మల్లన్న విగ్రహ ప్రతిష్టాపన అనంతరం జరగడం విశేషం.ఈ సందర్భంగా, గ్రామ ప్రజలు తమ కోటొక్క మొక్కులు తీర్చుకోవడానికి పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. మహిళలు ఇంటింటికీ నైవేద్యాలు సిద్ధం చేసి, సంప్రదాయబద్ధంగా బోనాలు తీసుకొచ్చారు. వేడుకల్లో భాగంగా శివసత్తులు, డప్పు చప్పుళ్ళు, డీజే పాటల మధ్య గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటూ పోచమ్మ తల్లిని భక్తి శ్రద్ధలతో పూజించారు. ఈ వేడుకలు ఎల్లారెడ్డిపల్లె గ్రామ ప్రజల కేరింతల మధ్య కనుల పండుగగా సాగాయి.ఈ వేడుకలో మాజీ సర్పంచ్ చింతల రాజేందర్ రెడ్డి, మూడెత్తుల మధునయ్య, మేకల మల్లేష్, కదుర్ల రాజిరెడ్డి, నిమ్మల భద్రయ్య, కూస సుమన్, నల్ల లింగ రెడ్డి, రాజేశ్వరరావు, బండార్ రాజుతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఆయుధాలు చేతికిచ్చి కొట్టుకొని చావుమని ఉక్రెయిన్ ను ఉసిగొలుపుతున్న

# నాటో వేటకుక్కలు!"




**"ఊళ్లను వల్లకాళ్లు చేసి,ఉక్రెయిన్ లో శాంతి తెస్తమని ఊదరగొడుతున్న గుంట నక్కలు!"**

**"దొంగలు దొంగలు కలిసి ఉక్రెయిన్ ఊళ్లు పంచుకుంటున్నరు!దొంగే దొంగన్న తీరు రష్యా పై గొంతు చించుకుంటున్నరు!"**

**"ఇళ్లు తగుల బెట్టినోళ్లే నీళ్లు పోసుకొస్తున్నరు!"**

**"వొళ్ళు పగుల గొట్టినోళ్లే మందు పూసుకొస్తున్నరు!"**



అంతర్జాతీయ చట్టాలకు,నీతి,నియమాలకు,సామాజిక ధర్మాలకు ఏమాత్రం కట్టుబడి ఉండకుండా ఏకపక్ష దాడులు జరిపేయుద్ధోన్మాదిగా ప్రఖ్యాతి గాంచిన అమెరికా,దాని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శాంతిదూతగా పిలిపించుకోవాలని,తహతహలాడుతున్నడు.తనకు నోబెల్ బహుమతి తప్పకుండా ఇచ్చి తీరాలని రకరకాల అంతర్జాతీయ వేదికల మీద పట్టుబడుతున్నడు .ప్రపంచంలోనే,నికార్సైన శాంతి దూతగా పిలిపించుకోవడానికి ఆయన ప్రతి చోట ఓ యుద్ధాన్ని సృష్టించి,ఆయుధాలు అందించి మానవాళి మీద మారణ హోమాలు జరిపించి దేశ దేశాలను వల్లకాళ్ళుగా మార్చివేసి ఆ మరుభూముల మీద తాను మాత్రమే శాంతిని స్థాపించగలనని ఓ బూటకపు శాంతి చర్చల నాటకాన్ని రక్తి గట్టిస్తున్నడు.ఆయన నిర్వాకం మూలంగా యుద్ధంలో కూరుకుపోయిన సదర్ దేశాలకు అప్పు పత్రం రాయించుకుని మారణాయుధాలను,శవపేటికలను అమ్ముకుంటున్నడు.యుద్ధానికి మారణాయుదాలు,రకరకాల శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన అప్పు క్రింద,దేశ పునర్నిర్మాణం పేర ఆయా దేశాల్లో ఉన్న ఖనిజ సంపదను తవ్వుకుపోయే ఒప్పంధాల మీద బలవంతంగా సంతకాలు చేయించుకుని తన దేశ బహుళజాతి కంపెనీలను అక్కడ మెట్టబెట్టిస్తున్నడువాటి రక్షణ కోసం శాశ్వత సైనిక స్థావరాలను,వేలాది బలగాలను, యుద్ధటాంకులను మోహరిస్తున్నడు.సహజ సిద్ధమైన ఆయన నిత్య కార్యక్రమంలో భాగంగానే ఆయన స్వదేశమైన అమెరికా పెట్టిన నిప్పు మూలంగా తగలబడుతున్న అనేక దేశాలలాగే రష్యా-ఉక్రెయిన్ లు కూడా యుద్ధకీలలకు భస్మీపతలమౌతున్నవి.ఉక్రెయిన్ లో జరుగుతున్న యుద్ధాన్ని చిటికెలో ఆపివేయిస్తానని వాగ్ధానం చేసి ఎన్నికల్లో నెగ్గిన డోనాల్డ్ ట్రంప్ రెండవ సారి అమెరికా గద్దెనెక్కాడు.అమెరికా చలవ తోనే,ట్రంప్ కన్నా ముందే అనేక తప్పుడు వాగ్ధానాలతో, కుయుక్తులతో వ్లదిమిర్ జెలెన్ స్కీ కూడా ఉక్రెయిన్ గద్దెనెక్కాడు.ఎక్కిందే తడవుగా పాశ్చాత్య దేశాల,బహుళ జాతి కంపెనీల,ధన దాహాన్ని తీర్చడం కోసం ఆయన మొదలేసిన నిర్వాకంలో భాగంగా తన మాతృ దేశం ఉక్రెయిన్ లో బహుళ జాతులు కొల్లగొట్టిన సిరి సంపదలోని తన వాటాను పొందడానికి తోడేళ్లతో దోస్తి గట్టిన జిత్తుల మారి గుంట నక్కలా మారాడు.తన స్వార్ధ ప్రయోజనాలను నెరవేర్చుకోవడం కోసం తనను నమ్మి గద్దెనెక్కించిన దేశ ప్రజలను బహుళజాతులతో చేతులు కలిపి బలిపీఠం ఎక్కించాడు.ప్రపంచంలోనే అత్యంత

గనుతికెక్కిన దేశ ద్రోహుల సరసన ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లదిమిర్ జెలెన్ స్కీ ఓ దివాళాకోరు రాజకీయవాదిగా,సినిమా రంగంలో తాను పోషించిన సహజ శైలి భఫూన్ పాత్రను సమర్ధవంతంగా పోషిస్తు,ఉక్రెయిన్ ప్రజల జీవితాలను అదోగతి పాలు చేస్తున్నడు. అమెరికాను నమ్మి అంట కాగితే,కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్లే ఉంటదని తెలిసి కూడా దేశాన్ని యుద్ధంలోకి నెట్టాడు ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను చూసి ప్రాణభయంతో సామ్రాజ్య వాదుల సహాయం కోసం దేభిరిస్తున్నడు రష్యాను చూసి బెంబేలెత్తుతున్నడు.తనలాగే

అమెరికాను నమ్ముకుని యుద్ధంలోకి దిగి,తాలిబాన్ ల దాటికి తట్టుకోలేక బ్రతుకు జీవుడా అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాత్రికి రాత్రే దేశం విడిచి పారిపోయిన ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షులు అశ్రఫ్ ఘని,గతంలో తాళిబాన్ ల చేతిలో ఉరితీయబడిన నజీబుల్లాలకు పట్టిన గతిని తలచుకుని జెలెన్ స్కీ గజ్జున వణికి పోయి చర్చల కన్నా ముందు రష్యాను కాల్పుల విరమణ చేయించడానికి వత్తిడి చేసేలా,ట్రంప్ ను ఒప్పించుమని ఈయూ నేతల వద్ద జెలెన్ స్కీ కాళ్ళావేళ్లా పడుతున్నడు.ఆయన దుర్మార్గమైన విధానాల వల్ల 2022 ఫిబ్రవరి 24 వ తేదీన,రష్యా-ఉక్రెయిన్ ల మధ్య ఆరంభమైన ఈ యుద్ధం ఈయూ,యూఎస్ ల ఎగదోతల వల్ల సంవత్సరాల తరబడి ఎడతెరిపి లేకుండా హోరా హోరీగా కొనసాగుతున్నది."అమెరికా పాలకులు,వారి తొత్తులు!మోసకలలో,క్రౌర్యంలో,కుట్రలు, కుతంత్రాలు పన్నడంలో ఎంతటి ఆరితేరిన ఘనులో,వారు అంతే పిరికి పందలు!"కుక్కకాటుకు చెప్పు దెబ్బలా,రష్యా కొనసాగిస్తున్న భీకర దాడులకు బేంబేలెత్తిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ,చర్చల కన్నా ముందు రష్యాను బేషరతుగా కాల్పుల విరమణ చేయించమని యురోపియన్ యూనియన్ నేతలను వెంటబెట్టుకుని ట్రంపు వద్ద ప్రాధేయ పడుతున్నడు.టర్కీలో శాంతి చర్చల జపం చేస్తూ,కాల్పుల విరమణకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చి రష్యాను నమ్మబలికి దాని దృష్టి మరల్చి మోసగించి అర్ధరాత్రి,మెరుపు దాడులు చేయించి ఉక్రెయిన్ తో రష్యా మీద నిద్రలోనే నిప్పుల వాన కురిపించి రష్యాకు అమెరికా వెన్నుపోటు పొడిచింది కాబట్టి ట్రంపుకు పుతిన్ తో కాల్పులు విరమించుమని అడుగడానికి ముఖం చెల్లని పరిస్థితి నెలకొన్నది.ఎందుకంటే?సీఐఏ ధ్వారా సేకరించిన రహస్య సమాచారాన్ని,అదునాతన ఆయుధాలను, టెక్నిషియన్ లను,అతి శక్తివంతమైన డ్రోన్లను అందించి ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్(ఎస్బీయూ)తో కలసి పక్కా,ప్రణాళికలను రూపొందించి,ఉక్రెయిన్ సరిహద్దులకు 4,500 కిలోమీటర్ల దూరంలో,సైభీరియా ప్రాంతంలో రష్యా రక్షణకు గుండెకాయలా,అత్యంత కీలకమైన ఒకయా,బెలయా ఎయిర్ బేస్ ల మీద రాత్రికి రాత్రే మెరుపు దాడి జరిపి నాలుగు ఎయిర్ బేస్ స్టేషన్లను,వ్యూహాత్మక అణు సామర్థ్యం కలిగిన టీయూ-95,టీయూ-22 వంటి 41 యుద్ధ విమానాలను ధ్వంసం చేయించి రష్యాను తీవ్ర ఆందోళనలోకి, ఆత్మరక్షణలోకి నెట్టివేయించిన అమెరికా,తగుదునమ్మా అని శాంతి మంత్రం జపిస్తున్నది. యుద్ధాన్ని విరమించడం రష్యాకు ఏమాత్రం ఇష్టం లేదని ఉక్రెయిన్,అమెరికా,ఈయూలు రష్యా మీద దొంగే,దొంగ,దొంగని అరుస్తున్న రీతిలో దుష్ప్రచారం చేస్తూ,దొంగ దాడికి పూనుకుంటున్నవి.వాస్తవంలో ఈ యుద్ధం కావాలని,రష్యా,ఉక్రెయిన్ ప్రజలు ఎవరూ కోరుకోలేదు.రత్నగర్భ ఉక్రెయిన్ ను వశపర్చుకోవడానికి అమెరికా,యురోపియన్ సామ్రాజ్యవాదులు వారి మోచేతి నీటికి అలవాటు పడి తోడేలుతో చేతులు కలిపిన గుంట నక్కలా బ్రతుక నేర్చిన తొత్తు పాలకుడు వ్లదిమిర్ జెలెన్స్కీలు పన్నిన దుష్ట పన్నాగంలో భాగమే రష్యా ఉక్రెయిన్ ల మధ్య ప్రజలకు అవసరం లేని ఈ అక్రమ యుద్ధం మొదలైంది.ఈ అవాంచిత యుద్ధాన్ని రాజేసింది వాళ్ళే!,దాన్ని ఆగకుండా కొనసాగిస్తున్నది వాళ్ళే!పైకి యుద్ధాన్ని ఆపాలని భూన బోంతరాలు దద్దరిల్లేలా,నేడు గగ్గోలు పెడుతున్నది వాళ్ళే!,వాళ్ళే యుద్ధోన్మాదులు!వాళ్ళే శాంతి దూతలు!ఇతరుల ఇంటికి నిప్పు పెట్టింది వాళ్ళే!,ఇంటి వానికి మంటలు ఆర్పడం ఇష్టం లేదని అరిచి పెడబొబ్బలు పెడుతున్నది వాళ్ళే!అది ప్రపంచానికి సుద్దులు చెప్పుతున్న అమెరికా,దాని మిత్ర కూటమి నాటో ప్రస్తుతం అనుసరిస్తున్న యుద్ధనీతి!పాశ్చాత్య పాలకులు పాటిస్తున్న రాజనీతి!.ఒకనాడు సిరిసంపదలతో తుల తూగుతున్న యూఎస్ఎస్ఆర్ ను కూలదోయడానికి,దాని సిరి సంపదలను కొల్లగొట్టడానికి దాని అజేయశక్తిని దెబ్బతీయడానికి,ఆయా దేశాల్లోని దేశ ద్రోహులను చేరదీసి యూ ఎస్ ఎస్ ఆర్ ను అనేక ముక్కలుగా విడదీశారు.ఒక్కొక్క ముక్కమీద మొత్తంగా మెట్ట బెట్టేశారు.అమెరికా,నాటోల చేతికి చిక్కకుండా ఒకే ఒక్క ముక్కగా ప్రస్తుతం మిగిలి ఉన్న రష్యాను కొల్లగొట్టడానికి,దాని ప్రక్కనే ఉన్న ఉక్రెయిన్లో పాగావేసే కుట్రను సఫలం చేయడానికి జెలెన్ స్కీతో గిల్లి కయ్యం పెట్టించి రష్యా పక్కలో బల్లెంలా,మొహరించారు.పెట్టుబడిదారులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం,ఒకరి ఇళ్లకు ఇంకొకరు నిత్యం నిప్పు పెట్టుకుంటరు.వారి ఉమ్మడి శత్రువులైన కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా తమ హస్తాల్లో ఉన్న కరవాలాలను కడుపులోకి ఒత్తుకుని కౌగిలించుకుంటరు.ఉమ్మడి శత్రువును ఓడించినంక అదే యుద్ధభూమిలో ఒకరి పొట్టలో ఇంకొకరు పొడుచుకుంటరు.అందుకే వారి వర్గ స్వభావంలో భాగంగానే,కుట్రలు కుతంత్రాలను కట్ట గట్టుకుని ఆనాడు సోవియట్ రష్యాను పతనం చేసినట్లే,నేడు పెట్టుబడి దారీ రష్యా తో పోటీపడే విషయంలో కూడా అదే పని చేస్తున్నరు.శిఖండిని ముందు పెట్టుకుని చేసే ఆ అక్రమ యుద్ధాన్ని గెలువలేమని తేలిపోయి అమెరికా,ఈయూ,ఉక్రెయిన్ పాలకులు చర్చల నాటకానికి తెర తీసి,రష్యా-అమెరికా అధ్యక్షుల శిఖరాగ్ర సమావేశం కోసం అలస్కాను ఎంచుకున్నరు. అలస్కా అంటే,దాని పూర్వ చరిత్ర ఏమిటంటే?,1804 లో స్థానిక ట్లింగిట్ తెగను నిర్ధాక్షిణ్యమైన ఊచకోత కోసి జారిస్ట్ రష్యా అలస్కాను ఆక్రమించింది.1853-56 మధ్య క్రిమియన్ యుద్ధంలో బ్రిటన్,ఫ్రాన్స్ ల చేతిలో అవమానకరమైన ఓటమిని చవిచూసి ఆర్ధిక సంక్షోభంలో కూరుకపోయిన రష్యా,తన వలస ప్రాంతమైన అలస్కాను అమెరికాకు అమ్ముకున్నది. అలస్కాకు సమీపంలో ఉన్న కెనడా,బ్రిటన్ ఆదీనంలో ఉన్నది.కాబట్టి బ్రిటన్ ఎప్పుడైనా దాడిచేసి ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండానే ఆక్రమించవచ్చనే భయం కూడా జార్ చక్రవర్తికి మొదలయ్యింది.

1775-83 మధ్య బ్రిటిష్ సామ్రాజ్యం మీద యుద్ధం చేసి 1776 జూలై 4 న జార్జి వాషింగ్టన్ నేతృత్వంలో అమెరికా స్వాతంత్రాన్ని ప్రకటించుకున్నది.1865 లో అంతర్యుద్దాన్ని ముగించుకున్న అమెరికా,తన దేశంలో కుప్పలుపడి పేరుకుపోయిన పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకానికి అవసరమైన మార్కెట్ కోసం వేగంగా విస్తరణను కొనసాగిస్తున్న అమెరికాకు వ్యాపార ప్రయోజనాల రక్షణ కోసం అలస్కా అవసరం అనివార్యమై ఉన్నది.అందుకే 1867 మార్చి 30 న,జార్ అలెగ్జాండర్ 2 ధ్వారా రష్యా నుండి 7.2మిలియన్ అమెరికా డాలర్లకు 6 లక్షల చదరపు మైళ్ళ విస్తీర్ణాన్ని కలిగి ఉన్న అలస్కాను అమెరికా కొనుగోలు చేసింది.అమ్ముకున్న 160 ఏళ్ళ తర్వాత రష్యా పాలకుడు పుటిన్,తన దాయాది దేశమైన ఉక్రెయిన్ తో తన దేశమైన రష్యాకు వచ్చిన యుద్ధాన్ని ఆపివేయడానికి చర్చించడానికి రావలసిందని ట్రంప్ ఆహ్వానం పంపిన నేపథ్యంలో అమెరికాతో శాంతి చర్చలు జరుపడానికి రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ అలస్కాకు వెళ్ళాడు.అక్కరకు రాని మంచు దిబ్బగా ఎగతాళికి గురి అయిన అలస్కా,బంగారు గనులు,చమురు నిక్షేపాలు బయటపడడంతో 1969 లో అమెరికా రాష్ట్రంగా మారిపోగా,అలస్కాలో 64 వేల ఎకరాల్లో అమెరికా అతి పెద్ద మిలిటరీ,ఎయిర్ బేస్ ను కలిగి ఉన్నది.కనుక రక్షణ రీత్యా,ఇరు దేశాధ్యక్షుల కలయికకు అలస్కా,కీలక స్థానమైన కేంద్ర బిందువుగా మారింది.అక్కడ ఇరు దేశాల అధ్యక్షులు కలిసినప్పడికి, ఎలాంటి ప్రతిపాధనలను,స్పష్టమైన హామీలను

ఇచ్చి,పుచ్చుకున్న నిర్ణయాలను ప్రకటించకుండానే అంతులేని అట్టహాసాన్ని ప్రదర్శించి,ప్రస్తుత చర్చలు సానుకూలంగా కొనసాగాయని తదుపరి సమావేశం రష్యాలో ఉంటుందని ముగించారు.కానీ అమెరికా చెప్పే ఏ మాటను కూడా నమ్మలేం!ఎందుకంటే దాని చరిత్ర అంతా వంచనాత్మకమైనది.నాటో ఏర్పాటు కాలంలో సోవియట్ రష్యా భారినుండి మమ్మల్ని మేం రక్షించుకోవడానికి మాత్రమే నాటోను ఏర్పాటు చేస్తున్నం ఆ భయం తొలిగిపోయిన రోజు నాటో రద్దైపోతుందని ప్రపంచాన్ని నమ్మ బలికి సోవియట్ ను విచ్చిన్నం చేసి నాటోను రద్దు చేయకపోగా,నేడు నిర్లజ్జగా,దురాక్రమణలకు పాల్పడుతున్నది. సోవియట్ విచ్చిన్న కాలంలో విడిపోయిన ఏ భాగంలో కూడా నాటో అడుగు పెట్టదని హామీ ఇచ్చి అన్నింటిలో మెట్టబెట్టి ఇచ్చిన హామీలను నిస్సిగ్గుగా ఉల్లంగించింది. ఎలాంటి వాణిజ్య సుంకాలను వసూలు చేయకుండా,పక్కవాళ్ళ ప్రమేయం లేకుండా,ఇతరులు ఇద్దరి మధ్య జోక్యం చేసుకోకుండా,స్వేచ్ఛా వ్యాపారం పేర నేను తెచ్చిన చట్టాలను తుచ తప్పకుండా నాతో పాటు అందరు అమలు చేయాలని తన తాబేధారులతో కలసి అమెరికా ఒకనాడు యావత్ ప్రపంచాన్ని వత్తిడి చేసింది.కానీ నేడు వాళ్లే,నాకు నచ్చని వాళ్ళతో వ్యాపారం చేయవద్దంటున్నరు.నాకు నచ్చని వాళ్ళతో వ్యాపారం చేస్తే నాకు ఇంత శాతం జరిమానా చెల్లించాలని గుండాయిజం చేస్తున్నది వాళ్ళే!,అది పాశ్చాత్యుల లెక్క!అది అమెరికాకు ఉన్న తిక్క!చరిత్రలో ఏ నీతి,నియమాలకు,ఏ అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు కట్టుబడని అరాచక దేశం భూమండలం మీద ఏదైనా ఉన్నదంటే?అది అమెరికా,దాని తైనాతీలేనని బల్ల గుద్ది చెప్పవచ్చు!.అమెరికా,చపల చిత్తుడైన ఆ దేశ అధ్యక్షుడు ట్రంపును ఎట్టి పరిస్థితులల్లోనూ,ఎంత మాత్రం నమ్మలేం!ఎందుకంటే?రష్యా ఉక్రెయిన్ ల మధ్య యుద్ధ విరమణ కోసం మధ్యవర్తిగా అది టర్కీలో జరిపిన చర్చల తతంగాన్ని ఉక్రెయిన్ ను రష్యా పైకి ఉసిగొలిపి అమెరికా దొంగ దెబ్బలతో ముగించింది.పట్టపగలు నిట్ట నిలువున ఉక్రెయిన్ ను దోచుకోదలచిన గజ దొంగలు ఒకే దెబ్బకు అనేక పిట్టలను కొట్టాలని పన్నిన కుటిల పన్నాగమే,ఉక్రెయిన్ రష్యాల మధ్య మొదలైన ఈ అక్రమ యుద్ధం!దాన్ని ఎప్పటికీ ఆరని రావణ కాష్టంలా అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి ఎగదోస్తున్నది.సోవియట్ రష్యాను కూల్చివేసి,విచ్చిన్నమైపోయి స్వతంత్ర దేశాలుగా మారిన అన్ని ముక్కలను అమెరికా నేతృత్వంలోని నాటో ముష్కర మూకలు తమ భల్లూకపు పట్టులో బిగించి పీల్చి పిప్పిచేసి బొందల గడ్డలుగా మార్చి వేశాయి.ఇక తమ పూర్తి ఆదీనంలోకి రాకుండా మిగిలిపోయిన ఏకైక నేల అయిన రష్యా తమ చెప్పు చేతల్లోకి రాకపోగా,తాము కబ్జాలోకి తీసుకో దలచిన పశ్చిమాసియా లోని తమ వ్యతిరేక దేశాలకు మద్దతునిస్తున్నది.తాము ఎదురులేకుండా దోచుకోదలచినమార్కెట్ మీద పోటీకొస్తున్నది.

"మన శత్రువును ఓడించడానికి, మనం చేస్తున్న యుద్ధంలో,మనం మాత్రమే గెలవడానికి వీలులేకుండా,మన శత్రువుకు మద్దతునిచ్చే వాడిని,వాని ప్రాంతం నుండి బయటకు రాలేని పరిస్థితిని కల్పించి,ఎవడి ప్రాంతంలో ఉన్న వాడిని,వాడి ప్రక్కవాడితో మట్టుబెట్టించడం యుద్ధ శాస్త్రంలో ఒక జిత్తులమారి సైనిక సూత్రం!".

"యుద్ధ క్షేత్రంలో మద్దతు తీసుకుంటున్న,మద్దతు ఇస్తున్న సంయుక్త బలగాలను విడదీసి ఏక కాలంలో ఇద్దరిని చిత్తు చేయడానికి యుద్ధ చర్యల్లో వేసే ఒక కుటిల ఎత్తుగడ!"

అందుకే'యూఎస్' తదితర పాశ్చాత్య పెట్టుబడి దారులకు పశ్చిమాసియా మీద తాము జరుపుతున్న దురాక్రమణ యుద్ధంలో తమను అడ్డుకోకుండా ఉండడం కోసమే రష్యాకు ఉక్రెయిన్ తో యుద్దాన్ని తగిలించాయి.ఉక్రెయిన్ ప్రజలకు కన్నీళ్లను, కష్టాలను మిగిలించాయి. రష్యాను యుద్ధ ఊబిలోకి దించి అలసి సొలసిపోయే వరకు యుద్ధాన్ని పొడిగిస్తూ,పుతిన్ ను పతనం గావించి అక్కడ తమ తొత్తును ప్రతిష్టించవచ్చు,రష్యా లేవలేని స్థితిలో ఉండగానే పశ్చిమ ఆసియాను వశపర్చుకోవచ్చుననే కుటిల తంత్రంలో భాగమే,ఉక్రెయిన్ రష్యాల మధ్య మొదలైన అక్రమ యుద్ధం.అక్కడ ఆ యుద్ధం జరుగుతున్న కాలంలోనే పాలస్తినా,ఎమెన్,లెబనాన్,సిరియా,ఇరాన్ ల మీద ఇజ్రాయెల్ ధ్వారా అమెరికా క్రూరమైన విధ్వంస కాండను కొనసాగిస్తున్నది.అమెరికా కుటిల పన్నాగం వల్ల ఉత్పన్నమైన ఉక్రెయిన్-రష్యాల మధ్య కొనసాగుతున్న వినాశకర యుద్ధం,ఆయా దేశాల్లో శవాల దిబ్బలను,భూడిద కుప్పలను సృష్టిస్తున్నది.ఆ యుద్ధాన్ని సృష్టించిన అమెరికా,దాని నాయకత్వంలోని నాటో కూటమి సభ్య దేశాలు,

ఉక్రెయిన్ కు ఆయుధాలను,యుద్ధంలో మరణించిన సైనికుల,అమాయక పౌరుల శవాలను ఖననం చేయడానికి అవసరమైన శవ పేటికలను,స్మశాన వాటికలను ఆధునీకరించడానికి,శవాల కుప్పలను,విధ్వంసమైన శిధిలాలను తరలించడానికి అవసరమైన యంత్ర సామాగ్రిని అమ్ముకుంటున్నవి.అమెరికా,దాని నాటో మిత్రులు అవలంబిస్తున్న ఈ చర్యను అత్యంత అమానుషమైనదిగా,ఇతరుల ఇళ్లకు నిప్పుబెట్టి,శవాల మీద రూపాయి బిళ్ళలు ఏరుకుని బ్రతికే క్రూరమైన చర్యగా,ప్రజాస్వామిక సమాజం ఖండిస్తున్నది మనుషులను చంపి శవాలుగా మార్చి,ఊరేగింపులో ఆ శవాల మీద చల్లే పేలాలు ఏరుకు తినడం నేర్చిన క్రూర పిశాచులు,ఉక్రెయిన్-రష్యాల మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ఆపడానికి ఏపాటి నిజాయితీని ప్రదర్శించగలరో వేచి చూడవలసిందే!.-



**ఎస్సార్ యాదవ్ (సీనియర్ జర్నలిస్ట్,సామాజిక,రాజకీయ విశ్లేషకులు)**